ఎస్‌బీఐటీ విద్యార్థులకు ఇన్ఫోసిస్‌లో ఉద్యోగాలు

విద్యార్థులతో ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 4: ఖమ్మం నగరంలోని ఎస్‌బీఐటీ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఐదుగురు విద్యార్థులు వివిధ దశల్లో సత్తా చాటి ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. శిక్షణ అనంతరం రూ.9 లక్షల వేతనం ఉంటుందన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ జీ ధాత్రి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఇన్ఫోసిస్‌లో 'మిస్ట్' విద్యార్థిని

బీజేఎస్ శావ్యశ్రీ

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 4: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ ఈఈఈ విభాగంలో ఫైనలియర్ చదువుతున్న బీజేఎస్ శ్రావ్యశ్రీ ఇన్ఫోసిస్‌లో ఉద్యోగం సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ తెలిపారు. శ్రావ్యశ్రీను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఇంజినీరింగ్ డీన్ డాక్టర్ జాకీర్‌హుస్సేన్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎంవీ.రామచంద్రరావురెడ్డి, ఈఈఈ విభాగం అధిపతి డాక్టర్ వై.రాజశేఖర్‌రెడ్డి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ టీ.రాఘవరాజు, తదితరులు అభినందించారు.

4.13 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోళ్లు

డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్

మాట్లాడుతున్న డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాస్

ఖమ్మం వ్యవసాయం, ఫిబ్రవరి 4 : ఉమ్మడి ఖమ్మం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) ద్వారా 2024-25 సంవత్సరానికి గాను 4.13 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నగరంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో జరిగిన సొసైటీ సమావేశంలో బిజినెస్ మేనేజర్ సందీప్‌తో కలిసి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలో 29 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ. 89.71 కోట్ల విలువైన 3.18 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.26.78 కోట్లతో 94.96 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. కొత్తగూడెం జిల్లాలో ఈ సీజన్ నుంచే ధాన్యం కొనుగోలు ప్రారంభం చేశామని, రోబోయే సీజన్‌లో మరింత విస్తరింపచేస్తామని తెలిపారు.

వార్షికోత్సవ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాసరావు, రమణారావు

ఖమ్మం, ఫిబ్రవరి 4: ఖమ్మం నగరంలోని జడ్పీ మీటింగ్ హాల్‌లో ఈ నెల 9న జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూరా పాఠశాల ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త, మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త సామాజిక విశ్లేషకులు ఐవీ రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవులను ప్రోత్సహించేందుకు సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ సభను విజయవంతం చేయాలని కోరారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ సాంకేతిక నిపుణుడిగా 'కూరపాటి'

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4: హైదరాబాద్ సీఆర్‌పీఎఫ్ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మండలంలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కూరపాటి రాజశేఖర్ 38వ జాతీయస్థాయి పోటీలకు సాంకేతిక నిపుణుడిగా ఎంపికయ్యారు. జాతీయస్థాయిలో జరిగే అథ్లెటిక్స్ పోటీలకు సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు రాజశేఖర్ ఎంపిక కావడం శుభపరిణామమని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ నెల 8 నుంచి 12 వరకు డెహ్రాడూన్‌లో జరిగే 38వ జాతీయస్థాయి పోటీలకు సాంకేతిక నిపుణులుగా రాష్ట్రం నుంచి నలుగురు ఎంపిక కాగా వారితో తమ గ్రామవాసి రాజశేఖర్ కూడా ఉండడం హర్షణీయమని అన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

సత్తుపల్లిటౌన్, ఫిబ్రవరి 4: మండలంలోని ద్వారకాపురి 7వ లైన్‌లో నిర్మిస్తున్న ఆలయానికి శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్ట్ సభ్యుడు గరిడేపల్లి నాగార్జున, వెంకటేశ్వరమ్మ దంపతులు అన్నపూర్ణ జ్ఞాపకార్థం వీరయ్య కుటుంబసభ్యులు మంగళవారం రూ.58,116 అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జునశర్మ, ఆలయ వ్యవస్థాపకుడు రాగాల చంద్రారెడ్డి, వందనపు సత్యనారాయణ, సోమిరెడ్డి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
INDUSIND BANK LTD.
COMMERCIAL VECHILE FOR SALE
1).TS28T1054 ASHOK LEYLAND DOST RLS BS6 -2024
Cell:9963659398
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

రఘునాథపాలెం, ఫిబ్రవరి 4 : ఖమ్మంజిల్లా భవన నిర్మాణ కార్మికుల మహాసభను మార్చి 1వ తేదీన ఖమ్మం అర్బన్ మండలంలోని కొత్తగూడెంలో నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు తెలిపారు. మంగళవారం మండల పరిధి బూడిదెంపాడు గ్రామంలో జరిగిన మార్బుల్స్ వర్కర్స్ యూనియన్ సభలో ఆయన మాట్లాడారు. జీపీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య, సంఘం బాధ్యులు రామకృష్ణ, నాగేశ్వరరావు, కే రాంబాబు, గురవయ్య, తోట నరేశ్, నాగరాజు, ఉపేందర్, వీరకృష్ణ, శీలం సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఎంపీటీసీ ఎన్నికలా? సర్పంచ్ ఎన్నికలా?

- స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామాల్లో చర్చోపచర్చలు
- తొలుత ఏ ఎన్నికలు జరుగుతాయంటూ వాకబులు
- పల్లెపోరుకు సమాయత్తమవుతున్న యంత్రాంగం
- మరోసారి పార్టీల నేతలతో అధికారుల సమావేశం

బోనకల్లు: మాట్లాడుతున్న ఎంపీడీవో, ఖమ్మం రూరల్: అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో, తహసీల్దార్

ఖమ్మం రూరల్/ తిరుమలాయపాలెం/ ఎర్రుపాలెం/ బోనకల్లు, ఫిబ్రవరి 4: రేపోమాపో స్థానిక సంస్థల ఎన్నికలకు నగరా మోగుతుందనే సంకేతాలు వస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో చర్చోపచర్చలు సాగుతున్నాయి. ఏ ఇద్దరుఔత్సాహికులు కలుసుకున్నా.. 'తొలుత ఎంపీటీసీ ఎన్నికలా? లేక సర్పంచ్ ఎన్నికలా? అంటూ చర్చించుకుంటున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ కావడంతో దాని పరిధిలోని గ్రామాల్లోనూ, పొరుగు గ్రామాల్లోనూ స్థానిక సంస్థల ఎన్నికలపై రసవత్తరమైన చర్చలు మొదలవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు ఖాయమైతే.. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలే జరుగుతాయనే ప్రచారం జరుగుతోంది. అయితే, సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి చాలాకాలం అయినందున ముందుగా పంచాయతీలకే ఎన్నికలు నిర్వహిస్తారేమోననే చర్చలు జోరుగా జరుగుతున్నాయి. పొలాల దగ్గర రైతులు, కూలీలు కూడా ఈ ఎన్నికల గురించే చర్చించుకుంటుండడం విశేషం.

ఇక ఎన్నికల్లో పోటీచేయాలనుకుంటున్న ఆశావహులు కూడా అప్రమత్తమయ్యారు. తమకు పరిచియమున్న అధికారులను సంప్రదిస్తున్నారు. 'ముందుగా ఏ ఎన్నికలు వస్తాయో జర చెప్పండి సారూ..' అంటూ వాకబు చేస్తున్నారు. ఒకవేళ సర్పంచ్ ఎన్నికలు ముందుగా వస్తే తమ గ్రామంలో రిజర్వేషన్లు ఎలా ఉంటాయంటూ కూపీ లాగుతున్నారు. అయితే, ఎంపీటీసీ ఎన్నికల కంటే సర్పంచ్ ఎన్నికలపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. ఖమ్మం రూరల్ మండలంలో కొంత ప్రత్యేక పరిస్థితి కన్పిస్తోంది. ఇక్కడ నూతనంగా ఏదులాపురం మున్సిపాలిటీ కావడంతో 12 గ్రామాలు అందులో విలీనమయ్యాయి. దీంతో 21 గ్రామాలకే స్థానిక ఎన్నికలు జరుగనున్నాయి. అయితే, మరో నాలుగు గ్రామాలను నూతనంగా పంచాయితీలు ప్రకటించే అవకాశం ఉండడంతో పంచాయితీల సంఖ్య పెరిగే అవకాశం కన్పిస్తోంది. అయితే, వారం రోజులుగా ఖమ్మం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. ప్రాదేశిక నియోజకవర్గాలు, పంచాయతీల ఎన్నికల ప్రక్రియను ఏకకాలంలో చేపడుతున్నారు. పోలింగ్ బూత్‌లు, ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఇప్పటికే ఓ దఫా అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. తాజాగా మంగళవారం మీటింగ్ పెట్టారు.

ఖమ్మంరూరల్లో 21పంచాయతీలు, 191వార్డులు

ఖమ్మం రూరల్ పునర్విభజన అనంతరం మండలంలో మొత్తం 21 పంచాయతీలు, 191 వార్డులు ఉన్నాయి. గతంలో 31 పంచాయలు, 263 వార్డులు ఉన్న విషయం విదితమే. అయితే కొద్ది రోజుల క్రితం మండల కేంద్రమైన పెద్దతండా, ఏదులాపురం, గొల్లగూడెం, బారుగూడెం, పల్లెగూడెం (పార్టు), ముత్తగూడెం, తెల్దారుపల్లి, మద్దులపల్లి, వెంకటగిరి, గుర్రాలపాడు, గుదిమళ్ల, పోలెపల్లి (పార్టు) గ్రామాలను కలిపి ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పాటుచేశారు. దీంతో మిగిలిన 21 పంచాయతీలకే సర్పంచ్ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ పంచాయతీల్లో ప్రస్తుత గణంకాల ప్రకారం 35,046 మంది ఓటర్లు ఉన్నారు.

తిరుమలాయపాలెంలో 50,723 ఓటర్లు

తిరుమలాయపాలెం మండలంలో 50,723 ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో శిలార్‌సాహెబ్ వెల్లడించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చేర్పుల మార్పుల అనంతరం సవరించిన ఓటర్ల వివరాలను సమావేశంలో వెల్లడించారు.

పార్టీల నేతలతో సమావేశం

ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో గంధం శ్రీలక్ష్మి మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. ఓటర్ల జాబితాపై చర్చించారు. ఓటర్ల తుది జాబితాలో సవరణలను పరిశీలించాలని కోరారు. బోనకల్లు మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో రమాదేవి మాట్లాడారు. మండలంలోని 22 గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితాపై చర్చించారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన కానిస్టేబుల్‌కు సీపీ అభినందన

బోనకల్లు, ఫిబ్రవరి 4: మండలంలోని నారాయణపురానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ కోట సురేశ్‌బాబు పోలీసుల రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. దీంతో అతడిని ఖమ్మం సీపీ సునీల్‌దత్ మంగళవారం ప్రత్యేకంగా అభినందించారు.

'కుసుమ హరినాథబాబా' వేడుకలు

శ్రీకుసుమ హరినాథబాబా వివాహాన్ని జరిపిస్తున్న అర్చకులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 4: తిరుమలాయపాలెంలోని శ్రీకుసుమ హరినాథబాబా వివాహ మహోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. తిరుమలాయపాలెం సరిహద్దులో ఉన్న ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల ప్రజలు ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వివాహ మహోత్సవం అనంతరం స్వామి వారి విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం జాతరను నిర్వహించారు.

రైలుబోగిలో పొగలు రావడంతో నిలిచిన రైలు

కారేపల్లి, ఫిబ్రవరి 4: కొత్తగూడెం నుంచి డోర్నకల్ వైపు బొగ్గు లోడ్‌తో వెళ్తున్న గూడ్స్‌రైలు బోగిలో పొగలు రావడంతో గేటు సమీపంలో నిలిపివేసిన ఘటన మంగళవారం కారేపల్లిలో జరిగింది. రైల్వే సిబ్బంది తెలిపిన ప్రకారం... బోగిలో పొగ రావడంతో ఇల్లెందు రోడ్డులోని రైల్వేగేటు వద్ద ఉన్న గేట్‌మెన్ గమనించి కారేపల్లి రైల్వేస్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించారు. స్టేషన్‌మాస్టర్ లోకో పైలట్‌ను అప్రమత్తం చేయడంతో రైలును పేరుపల్లి రైల్వేగేటు దాటి సిగ్నల్ వద్ద నిలిపివేశారు. సాంకేతిక లోపంతో కారణంగా బొగిలో పొగ వచ్చిందని తెలుసుకున్న రైల్వే అధికారులు దానిని సరిచేశారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 4 : ఖమ్మ నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంప్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ మా జీ జాతీయ నాయకులు భాగం హేమంత్ రావు హాజరై ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

శ్రీదేవి నర్సింగ్ హోమ్‌లో అవగాహన సదస్సు

రోగులకు క్యాన్సర్ పరీక్షలు చేస్తున్న డాక్టర్ శ్రీదేవి

ఖమ్మం సిటీ, ఫిబ్రవరి 4 : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఖమ్మం నగరంలోని శ్రీదేవి నర్సింగ్ హోమ్‌లో మహిళా రోగులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఖమ్మం ఐఎంఏ, లయన్స్‌క్లబ్ ఆఫ్ ఖమ్మం వారి సహకారంతో స్థానిక వైద్యురాలు శ్రీదేవి ఉచితంగా రక్త, ఇతర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు క్యాన్సర్ బాధితుల సంఖ్య విపరీతంగా పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యాధి గురించి తెలుసుకుని క్రమపద్ధతిలో వైద్యసేవలు పొందితే ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రతినిధులు గెల్లా శ్రీరామ్, దుర్గా నాగేశ్వరరావు, యేటుకూరి శ్రీనివాసరావు, వెంకయ్య, అలీమ్, కుక్క రాజు పాల్గొన్నారు.

'క్యాన్సర్ కారక పదార్థాలకు దూరంగా ఉండాలి'

మధిర/ ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4: క్యాన్సర్ కారక పదార్థాలకు దూరంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. ఆశా డే సందర్భంగా వైద్య శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్యాన్సర్ వ్యాధులపై దెందుకూరు పీహెచ్‌సీలో మంగళవారం నిర్వహించిన వర్క్‌షాపులో వైద్యాధికారులు పృథ్వీరాజ్‌నాయక్, వడ్లముడి వెంకటేశ్వర్లు, చెరుకూరి దివ్యశృతి మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించాలని, నూనెలో పదేపదే మరిగించి ఉడికించిన పదార్థాలు తినవద్దని, ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. అలాగే, ఆశా డే సందర్భంగా ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు పీహెచ్‌సీలోనూ మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తహీనత, పౌష్టికాహారం గురించి వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్ వివరించారు. వైద్యులు డాక్టర్ రంజిత్, కార్తీక్, లక్ష్మి, లోహిత, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, ఫిబ్రవరి 4: స్థానిక తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు క్యాన్సర్‌పై మంగళవారం ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ భాస్కర్‌రావు, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రజ్ఞ, ఐశ్వర్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 10న చలో హైదరాబాద్

వైరాటౌన్, ఫిబ్రవరి 4: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజావ్యతిరేకంగా ఉందని, తెలంగాణకు మొండి చేయి చూపించినందుకు నిరసిస్తూ బడ్జెట్ సవరించి తెలంగాణకు తగిన స్థాయిలో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరుపనున్న మహాధర్నాలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ కోరారు. మంగళవారం వైరా బోడేపూడి భవనంలో వ్యవసాయ కార్మి సంఘం వైరా మండల కార్యదర్శి తూము సుధాకర్ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధిహామీ పనులకు బడ్జెట్‌లో నిధులు కోత విధించి పేదలకు పనులు దొరకకుండా చేసిందని విమర్శించారు. అనంతరంప్రజాసంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. సమావేశంలో నాయకులు తాళ్లపల్లి కృష్ణ, చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీఇనవాసరావు, తోట నాగేశ్వరరావు, గుమ్మా నర్సింహారావు, షేక్ రెహానాబి, షేక్ మజీద్, బి.యనమద్ది రామకృష్ణ, ఓర్సు సీతారాములు, శివాజి పాల్గొన్నారు.

ప్రవీణ్‌కు 'మార్పు స్వచ్ఛంద సంస్థ' చేయూత

వైరాటౌన్, ఫిబ్రవరి 4: మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని గండగలపాడు గ్రామానికి చెందిన మరుగుజ్జు పూర్ణకంటి ప్రవీణ్‌కు మంగళవారం రూ.5వేలు అందజేశారు. ప్రవీణ్ పూర్తి అంగవైకల్యంతో పుట్టడం వల్ల ఏ పనిచేసుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత ప్రవీణ్ ఇంటికెళ్లి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో పాపగంటి రాంబాబు, పూర్ణకంటి పద్మ, పూర్ణకంటి కావ్య, పూర్ణకంటి లోకేస్, మందా కౌసల్య, పాపగంటి వాసు, బల్లెపోగు ధనలక్ష్మి, గుజ్జా పూర్ణ, చర్చి ఫాదర్ పూర్ణకంటి ఏసు, దాసు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 4 : కరాటే పోటీల్లో ఖమ్మం నగరంలోని ప్రైవేట్ స్కూల్స్‌కి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ గెలుచుకున్నారు. న్యూఇరాలో సయ్యద్ అమీర్‌పాషా జాతీయస్థాయిలో బ్లాక్‌బెల్ట్ సాధించాడు. విద్యార్థులను చైర్మన్ ఐవీ రమణరావు, డైరెక్టర్ భూమేశ్వరరావు అభినందించారు. సర్వజ్ఞలో శ్రీరామకృతిక జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించింది. విద్యార్థిని డైరెక్టర్స్ ఆర్‌వీ నాగేంద్రకుమార్, నీలిమ అభినందించారు. రెజోనెన్స్‌శ్రీనగర్‌లో ధనుష్ బంగారు పతకాన్ని సాధించాడు. విద్యార్థులను డైరెక్టర్ కె శ్రీధర్‌రావు, కృష్ణవేణి అభినందించారు. వికాస్‌లో రిషిక్‌శ్రీహన్, మోక్షశ్రీ బంగారు పతకాలు సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ లావణ్య అభినందించారు.

'పాలెం' సబ్‌స్టేషన్‌లో 33కేవీ ఫీడర్ అనుసంధానం

రఘునాథపాలెం, ఫిబ్రవరి 4 : విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చేసేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 33 కేవీ మంచుకొండ ఫీడర్‌ను రఘునాథపాలెం సబ్‌స్టేషన్‌లో సబ్‌స్టేషన్ వద్ద కొత్త లింగల ఫీడర్‌తో అనుసంధానం చేసినట్లు ఏడీఈ సంజీవ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సబ్‌స్టేషన్ వద్ద 33కేవీ సబ్ స్టేషన్‌లో రూ.20 లక్షల వ్యయంతో జరుగుతున్న పనులను జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్ ఏ సురేందర్ పర్యవేక్షించారు. దీంతో రఘునాథపాలెం, కామేపల్లి మండలాల్లోని గ్రామాలకు వేసవిలో అంతరాయం ఉండదన్నారు. ఖమ్మం సబ్ డివిజన్ ఇంజినీర్ రామారావు, రఘునాథపాలెం సెక్షన్ ఇంజినీర్ శంకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 4 : మండలానికి చెందిన మాజీ ఎంపీపీ గుత్తా రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2025 సంవత్సర క్యాలెండర్, డైరీలను ఆ పార్టీ మండలాధ్యక్షుడు అజ్మీరా వీరూనాయక్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మాదంశెట్టి హరిప్రసాద్ ఆవిష్కరించారు. మంగళవారం చిమ్మపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ 420 హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిందన్నారు. ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలను రేపుమాపు అంటూ మాయమాటలతో రేవంత్ సర్కార్ పబ్బం గడుపుతోందని దుయ్యబట్టారు. మాజీ వార్డు సభ్యులు గుండ్ల ముత్తయ్య, కాళంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరరావు, రాచర్ల రామ్మూర్తి, రమేశ్, గంగిరెడ్డి విజయ్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వే పారదర్శకంగా ఉండాలి

బోనకల్లు, ఫిబ్రవరి 4: యాసంగి పంటల డిజిటల్ క్రాప్ సర్వే పారదర్శకంగా ఉండాలని డీఏవో ధనసరి పుల్లయ్య.. సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ క్రాప్ సర్వేపై బోనకల్లు రైతువేదికలో వ్యవసాయ శాఖ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వేలోని సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్‌కుమార్, బంధం రజిత, పండుగ అనూష, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, షేక్ హుస్సేన్‌సాహెబ్, నాగినేని నాగసాయి పాల్గొన్నారు.

మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 4: మండలంలోని విప్పలమడక, సిరిపురం గ్రామాల్లో మిగిలిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం విప్పలమడక గ్రామంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రులు ప్రకటించినా అధికారులు కొనుగోలు చేయడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం రాసులు జనవరి31వరకు కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, చివరి తేది గడువు కంటే నాలుగు రోజులు ముందుగానే కొనుగోళ్లను నిలిపివేశారన్నారు. కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్‌లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్‌పాయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు మేడా శరబంది, షేక్ జానిమియా, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొల్లా వెంకటేశ్వరరావు, రుద్రాక్షల వెంకటయ్య, దేవభక్తిని అర్జున్‌రావు, భద్రయ్య, మురళి, సాంబశివరావు, రామారావు, పుల్లారావు, రైతులు పాల్గొన్నారు.

'ధ్యానం వల్ల జ్ఞానం, ఆరోగ్యం సిద్ధిస్తాయి'

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 4: ధాన్యం వల్ల జ్ఞానం, ఆరోగ్యం సిద